ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 17.04.2024 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. లోక్ సభ ఎన్నికల మొదటి విడతకు ప్రచారం ముగిసేందుకు కొన్ని గంటలే మిగిలి ఉండడంతో అన్నీ పార్టీలు తమ ఎన్నికల ప్రచారాన్ని ఉధృతం చేశాయి.
2. **ఛత్తీస్ గఢ్ లోని బస్తర్ డివిజన్ లో నిన్న జరిగిన ఎన్కౌంటర్ లో 29 మండి మావోయిస్టులు మరణించారు.**
3. **శ్రీరామ ప్రాణ ప్రతిష్ట అనంతరం జరుగుతున్నా తొలి రామనవమికి అయోధ్యలో భారీగా ఏర్పాట్లు చేశారు.**
4. 2024-25 ఆర్థిక సంవత్సరం నుంచి భారత స్థూల జాతీయోత్పత్తి పెరుగుదల రేటు 6.8 శాతం ఉంటుందని అంతర్జాతీయ ద్రవ్య నిధి అంచనా వేసింది.

---------------------

**ELECTIONS:** లోక్ సభ ఎన్నికల మొదటి విడతకు ప్రచారం ముగిసేందుకు కొన్ని గంటలే మిగిలి ఉండడంతో అన్నీ పార్టీలు తమ ఎన్నికల ప్రచారాన్ని ఉధృతం చేశాయి. తమ అభ్యర్థులకు మద్దతు కూడగట్టేందుకు ప్రముఖ ప్రచార కర్తలు ఇంటింటి ప్రచారం బహిరంగ సభలు రోడ్డు షోలో ర్యాలీలు నిర్వహిస్తున్నారు. లోక్సభ ఎన్నికల మొదటి విడత పోలింగ్ 19వ తేదీన జరగనుంది. పశ్చిమ బెంగాల్ లోని రాయి గంజ్ పార్లమెంటరీ నియోజకవర్గంలో నిన్న ఎన్నికల సభలో మాట్లాడుతూ బీజేపీ సీనియర్ నాయకుడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కేంద్ర దర్యాప్తు సంస్థలు తమ విధులను నిర్వహిస్తున్నప్పుడు తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి చెందిన గుండాలు ఆ సంస్థల పైన బెంగాల్లో దాడి చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. పశ్చిమబెంగాల్ అధికార పార్టీ ఆ రాష్ట్రానికి ఏమాత్రం సరిపడని ఒక సంస్కృతిని పెంపొందిస్తోందని నరేంద్ర మోడీ ఆరోపించారు బెంగాల్లో అవినీతి సంస్కృతి పెరిగిపోయిందని

పౌరసత్వ చట్టం గురించి తృణమూల్ కాంగ్రెస్ నాయకురాలు మమతా బెనర్జీ దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. బంగ్లాదేశ్ రోహింగ్యా ప్రజలను కాంగ్రెస్ ఓట్ బ్యాంకుగా వినియోగిస్తుంది కనుక మమతా బెనర్జీ ఆ చట్టాన్ని వ్యతిరేకిస్తున్నారని కూడా నరేంద్ర మోడీ అన్నారు. వికసిత్ భారత్ లో భాగం అయ్యేందుకు రాయి గంజ్ ప్రజలు బిజెపికి ఓటు వేయాలని ప్రధానమంత్రి పిలుపునిచ్చారు నిన్న సాయంత్రం అస్సాంలోని గౌహతిలో నరేంద్ర మోడీ రోడ్ షో నిర్వహించారు గౌహతి చేరుకున్న నరేంద్ర మోడీకి పార్టీ కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు వందలాది మంది రోడ్ల పక్కన ఆయన రోడ్ షో సందర్భంగా ప్రధానమంత్రి కి కరతాళధ్వనులతో స్వాగతం పలికారు. NDA అభ్యర్థి తరఫున మోడీ ఈరోజు నల్బాడీ  లోక్సభ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం జరుపుతారు ఇదిలా ఉండగా కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు ప్రియాంక గాంధీ Jorhat నియోజకవర్గంలో నిన్న ప్రచారం నిర్వహించారు.

**NSD**

-------------------------

**CONGRESS LIST:** లోక్ సభ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ మరో ముగ్గురు అభ్యర్థుల పేర్లను ప్రకటించింది జార్ఖండ్లోని గోదా లోక్ సభ స్థానంలో దీపిక పాండే సింగ్ ను చత్రా లోక్ సభ స్థానం నుంచి కృష్ణానంద్ త్రిపాఠిని పార్టీ పోటీలో నిలబెట్టింది. ధన్ బాద్ నుంచి అనుపమ సింగ్ పార్టీ తరఫున పోటీ చేస్తారు.

**NSD**

---------------------------

**ENCOUNTER:** చత్తీస్గఢ్ లోని భాస్కర్ డివిజన్లో కంకర్ జిల్లాలో భద్రతా దళాలతో నిన్న జరిగిన ఎన్కౌంటర్లో 29 మంది మావోయిస్టులు మరణించారు సరిహద్దు భద్రతా దళానికి  చెందిన ఇద్దరు జవాన్లు ఒక ఇన్స్పెక్టర్ ఎదురుకాల్పుల్లో గాయపడ్డారు. చత్తీస్గఢ్ లో మావోయిస్టులతో ఎదురు కాల్పులు జరగడం ఈ స్థాయిలో ఇదే మొదటిసారి అని ఆకాశవాణి విలేకరి తెలియచేస్తున్నారు. సరిహద్దు భద్రత దళం జిల్లా రిజర్వ్ గార్డులు ఆ ప్రాంతంలో మావోయిస్టుల

ఉనికి గురించి సమాచారం అందుకుని గాలింపు జరుపుతున్నారని నిన్న మధ్యాహ్నం కంకర జిల్లాలో చోటా భేటియా పోలీస్ స్టేషన్ ప్రాంతంలో హెప్పటోలా అడవుల్లో ఈ ఎన్కౌంటర్ జరిగిందని తెలుస్తోంది సుమారు రెండున్నర గంటల పాటు ఇరుపక్షాల మధ్య కాల్పులు జరిగాయి ఎన్కౌంటర్లో పెద్ద సంఖ్యలో మావోయిస్టు మరణించారు ఇంతవరకు 29 మృతదేహాలను కనుగొన్నారు ఎదురు కాల్పుల్లో సరిహద్దు భద్రతా దళానికి చెందిన ఇద్దరు జవాన్లు ఒక ఇన్స్పెక్టర్ గాయపడ్డారు గాయపడిన వారిని రాయిపూర్కు చికిత్స నిమిత్తం తరలించారు ఘటనా స్థలం నుంచి 15 ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు.

**NSD**

-------------------------------

**ABHA CGHS:** కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకం - CGHS రికార్డులను అభా నంబర్ కు జోడించాలన్న ప్రభుత్వ నిర్ణయానికి సంబంధించి తప్పుడు సమాచారం వ్యాప్తి కాకుండా నిరోధించాలని కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య మంత్రిత్వశాఖ ప్రజలను కోరింది. రోగులు, సీజిహెచ్ఎస్ లబ్ధిదారులకు మొబైల్ ఫోన్ల ద్వారా వైద్య రికార్డులను అందించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆ శాఖ వర్గాలు తెలియజేశాయి. ప్రభుత్వానికి ప్రజలను మభ్యపెట్టే దురుద్దేశం లేదని పునరుద్ఘాటించాయి. అభా ద్వారా ప్రభుత్వం ప్రజల ఆర్థిక స్థితిని తెలుసుకుంటుందని వస్తున్న ఆరోపణలను ఆరోగ్య మంత్రిత్వ శాఖ అధికారులు ఖండించారు. అభాకు, కేంద్ర ప్రభుత్వ ఆర్థిక పథకాలకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు.

**NSD**

-------------------------------

**IMF:** 2024 25 ఆర్థిక సంవత్సరానికి భారత్ లో స్థూల జాతీయోత్పత్తి పెరుగుదల రేటు 6.8% ఉంటుందని అంతర్జాతీయ ద్రవ్య నిధి ఐఎంఎఫ్ నిన్న తెలియచేసింది. వరల్డ్ ఎకనామిక్ అవుట్ లుక్ నివేదికలో భాగంగా ఐఎంఎఫ్ జనవరిలో 6.5% గా పేర్కొన్న పెరుగుదల రేటు అంచనాను

30 బేస్సెస్ పాయింట్ల మేరకు పెంచింది. భారత్లో ఆర్థిక పెరుగుదల పటిష్టంగా కొనసాగుతుందని 2025 26 ఆర్థిక సంవత్సరంలో 6.5% మేరకు వృద్ధి రేటు ఉంటుందని ఐఎంఎఫ్ తన నివేదికలో పేర్కొంది. దేశీయంగా డిమాండ్ పెరగడం పనిచేసే వయో వర్గంలో ఉన్న జనాభా పెరగడం మొదలైన కారణాలవల్ల పెరుగుదల పటిష్టంగా ఉండే అవకాశం ఉందని అంతర్జాతీయ ద్రవ్యనిధి తెలిపింది. అంతర్జాతీయంగా పెరుగుదల రేటు 20203లో 3.2 శాతం ఉండగా ఈ ఏడాది వచ్చే ఏడాది కూడా అదే విధంగా కొనసాగుతుందని ఐఎంఎఫ్ చెప్పింది. దీంతో భారత్ ప్రపంచంలోనే అతి వేగంగా పెరుగుతున్న అర్థవ్యవస్థగా నిలిచింది అదే కాలంలో చైనాలో 4.6% మాత్రమే పెరుగుదల సాధిస్తారని అంచనా వేస్తున్నారు.

**NSD**

--------------------------------

**INDIA EXPORTS:** 2023 24 ఆర్థిక సంవత్సరంలో మన దేశం నుంచి మొత్తం మీద ఎగుమతులు రికార్డ్ స్థాయిలో 776.68 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి గత ఏడాది అత్యధిక స్థాయిలో జరిగిన ఎగుమతుల మొత్తాన్ని ఇది అధిగమించినట్లు పాండిచ్చే పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలియజేస్తుంది అంతకుముందు 2022 23 ఆర్థిక సంవత్సరంలో ఎగుమతులు 776.40 బిలియన్ డాలర్ల మేరకు జరిగాయి మొత్తం మీద దిగుమతులు 854.80 బిలియన్ డాలర్ల మరి ఎక్కువ జరిగాయని అంతకుముందు ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే మైనస్ 4.81 శాతం మేరకు పెరుగుదల నమోదయిందని వాణిజ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది మొత్తం మీద వాణిజ్య లోటు కూడా 35.77 మేరకు మెరుగైందని మంత్రిత్వ శాఖ తెలియజేస్తుంది.

**NSD**

----------------------

**RAM NAVAMI-AYODHYA:** శ్రీరామ ప్రాణ ప్రతిష్ట అనంతరం జరుగుతున్న తొలి శ్రీరామ నవమికి ఈరోజు అయోధ్యలో భారీగా ఏర్పాట్లు చేశారు వేలాదిమంది భక్తులు ఈ సందర్భంగా అయోధ్యకి చేరుకుంటుండడంతో విస్తృతంగా భద్రత ఏర్పాట్లు చేశారు. అయోధ్యా నగరంలోకి భారీ

వాహనాలను అనుమతించడం లేదు ప్రధాన ఉత్సవం జరిగే ప్రాంతంలో సీసీటీవీ కెమెరాలు డ్రోన్ కెమెరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షణ జరుపుతున్నారు. భక్తుల సౌకర్యం కోసం రామచంద్రుడి దర్శనానికి 7 క్యూ లైన్లు ఏర్పాటు చేశారు తాత్కాలికంగా ఆరోగ్య కేంద్రాలు తాగునీటికి కూడా అనేక చోట్ల ఏర్పాటు చేసినట్లు ఆకాశవాణి విలేకరి తెలియజేస్తున్నారు. ప్రపంచంలోనే అత్యధిక సంఖ్యలో యాత్రికులు వస్తున్న ఘనత సాధించిన రామాలయం శ్రీరామనవమి సందర్భంగా కొత్తగా చరిత్ర సృష్టించ నున్నదని ఆకాశవాణి విలేకరి తెలియచేస్తున్నారు అభిజిత్ లగ్నంలో రామలల్ల ఆలయంలో ఈరోజు మధ్యాహ్నం 12 గంటల 16 నిమిషాలకు నేరుగా సూర్య కిరణాలు రామ్ లల్లా విగ్రహం నుదుటిపై పడతాయని ఒక అద్భుతమైన దృశ్యాన్ని భక్తులు చూడనున్నారని తెలుస్తోంది. దాంతో పాటు రామజన్మోత్సవానికి సంబంధించిన వేద మంత్రాల ఘోష మధ్య లక్షలాదిమంది భక్తులు దర్శనం చేసుకోనున్నారు. 56 రకాల వంటకాలతో కొత్తిమీరతో శ్రీరామచంద్రుడికి నైవేద్యం సమర్పించనున్నారు.

**NSD**

---------------------------

**TELANGANA:** ఎన్నికల కమిషన్ అనుమతి ఇవ్వడంతో తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో కల్యాణోత్సవ వేడుకల ప్రత్యక్ష ప్రసారం కొనసాగుతుంది. అయితే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉన్న కారణంగా ప్రభుత్వం తరఫున ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆమె భర్త సాంప్రదాయంగా ముత్యాల తలంబ్రాలను పట్టు వస్త్రాలను స్వామివారికి సమర్పిస్తారు. దేవాదాయ కమిషనర్ హనుమంతరావు నిన్న సాయంత్రం ఈ విషయం మీడియాకు తెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి లేదా దేవాదాయమంత్రి సాధారణంగా స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించడం సంప్రదాయంగా వస్తుండగా ఈసారి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లో ఉండడంతో ఈ బాధ్యతను ప్రధాన కార్యదర్శి నిర్వర్తిస్తారు. ఎన్నికల కమీషన్ అంతకు ముందు కళ్యాణోత్సవ ప్రత్యక్ష ప్రసారాన్ని కూడా అనుమతించలేదు.

**MSL**

----------------------------------------

**IRAN:** ఇరాన్ లో అణు వ్యవస్థలపై ఇజ్రాయిల్ దాడి జరిపే అవకాశం ఉందన్న వార్తల పట్ల అంతర్జాతీయ అణు సంస్థ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ దేశాలన్నీ అత్యంత సమయమనం పాటించాలని ఐఏఈఏ డైరెక్టర్ జనరల్ విజ్ఞప్తి చేశారు. ఇరాన్ భద్రత కారణాలతో తాత్కాలికంగా తన అణువ్యవస్థలను మూసివేసిందని ఇజ్రాయిల్ పై గత వారాంతంలో భారీ దాడులు జరిపిన అనంతరం తన అణు వ్యవస్థలు మూసివేయాలని నిర్ణయించిందని ఆయన తెలియజేశారు.

**NSD**

------------------------------

**HIMANI RANA : MEENU SSP-I**
**16.04.2024**
**PM-RAIGANJ**

Senior BJP leader and Prime Minister Narendra Modi said when central investigation agencies are doing their duties; the Trinamool Congress supported goons are attacking them in Bengal. He accused the ruling party of West Bengal for growing a culture that does not suit Bengal. Mr. Modi was addressing a public meeting at Raiganj parliamentary constituency in support of the party candidate. He said a culture of corruption has grown in Bengal.

Mr. Modi also accused TMC leader Mamata Banerjee for spreading rumour about CAA. He said Mamata is against CAA because then the illegal intruders from Bangladesh and Rohingya people can not be used as vote bank by TMC. Under CAA they will be wiped out.

Mr. Modi called the people of Raiganj to vote for BJP and be a part of a developed India.<>**KALYAN LAHA/ KOLKATA/ MAIL/1830 HRS.**

**International Monetary Fund**

The International Monetary Fund, IMF, today raised India’s Gross Domestic Product (GDP) growth projection to 6.8 percent for the financial year (FY) 2024-25. In its update to the World Economic Outlook, the IMF has raised 30 basis points from its January forecast of 6.5 percent. In its report the

IMF said, Growth in India is projected to remain strong at 6.8 percent in FY 2024-25, and 6.5 percent in FY 2025-26 with the robustness reflecting continuing strength in domestic demand and a rising working-age population. It also said that the Global growth, estimated at 3.2 percent in 2023, is projected to continue at the same pace in FY 2024-25 and FY 2025-26. With this, India continues to be the fastest growing economy of the world, ahead of China’s growth projection of 4.6 percent during the same period.

**HIMANI RANA : MEENU SSP-I**
**16.04.2024**
**RAM NAVAMI-AYODHYA**

After the life consecration ceremony of Lord Ramlala, there is special celebration in Ayodhya on the first Shri Ram Janmotsav, to be celebrated tomorrow. The process of devotees reaching Ayodhya on the occasion of Ram Navami has started. In view of the crowd of devotees, elaborate security arrangements have been made. Entry of heavy vehicles has been prohibited. The fair area is being monitored through closed circuit TV and drone cameras. Seven lines are being made for the convenience of the devotees. Apart from this, arrangements have also been made for temporary medical centers and pure drinking water at various places. More from our Ayodhya correspondent.

***The grand and divine Ram temple has earned the top position in the world in the number of visitors, so now the birth anniversary of Lord Ram Lala is also going to create a new history, Abhijit tomorrow in the Ram Lala temple glittering with flower decorations and electric chandeliers. In the Muhurta, at 12.16 pm, Ramlala's forehead will be illuminated by the rays of the sun, a wonderful and historical scene will be seen. Along with this, the entire complex will resonate with the rituals of Ram Janmotsav and recitation of Veda mantras. Prasad will be distributed among the devotees by offering 56 types of dishes and coriander leaves to Ram Lala. Rajendra Soni, AKASHVANI NEWS, Ayodhya.<>***

***Lucknow, Uttar Pradesh /MAIL/1847HRS.***

**HIMANI RANA : MEENU SSP-I**

**16.04.2024**

**CONGRESS LIST**

The Congress today released another list of three candidates for Jharkhand with regards to the ensuing Lok Sabha elections. The party has fielded Deepika Pandey Singh from the Godda Lok Sabha seat of Jharkhand while Krishna Nand Tripathi will fight from the Chatra Lok Sabha seat. Meanwhile, Anupama Singh will contest from the Dhanbad seat.

<><>ARPITA/1836

India's overall exports are estimated to reach 776.68 billion dollars in financial year 2023-24, surpassing last year's highest record. The Ministry of Commerce and Industry said in a release that that the overall exports in the preceding financial year, 2022-23, was 776.40 Billion dollars. The Ministry added that overall imports in the financial year 2023-24 are estimated to be 854.80 Billion dollars, exhibiting a negative growth of minus 4.81 per cent compared to the preceding financial year. It further said that the overall trade deficit is estimated to significantly improve by 35.77 percent, from 121.62 Billion dollars in financial year 2022-23 to 78.12 Billion dollars in financial year 2023-24.

**PARAS FSP-I 16.04.2024**

**ABHA - CGHS**

The Health Ministry has urged people to stop the spread of misinformation on its recent move to link Central Government Health Scheme (CGHS) records to ABHA number. The Ministry said, the move is aimed to present the patients and CGHS beneficiary their medical records on their mobile phones. It emphasized that the linking records will prevent hospitals from holding on to medical records which wastes money and time. The Ministry also reiterated that the government has no ulterior motive to hide. It quashed allegations of government using ABHA to track people's money and said that ABHA is not linked to any monetary or fiscal scheme of the government.

The Ministry noted that ABHA is a proxy of Aadhaar in the sphere of health and will eventually apply to all Indian citizens at every health facility.

**<><>ADARSH/1426**